ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30.03.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నమో యాప్ ద్వారా అస్సాం, పుదుచ్చేరి బిజెపి కార్యకర్తలతో 'మేరా బూత్ సబ్సే మజ్బూత్' సంవాద్ కార్యక్రమంలో ప్రసంగిస్తారు.
2. భారత ఆహార భద్రత, జీవనోపాధిలో మత్స్య రంగం కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.
3. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఈరోజు ప్రారంభం కానుంది.
4. ముంబైలో నిన్న రాత్రి జరిగిన ఐపీఎల్ రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ పై - ముంబై ఇండియన్స్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## PM-MERA BOOTH SABSE MAZBOOT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నమో యాప్ ద్వారా అస్సాం, పుదుచ్చేరి బిజెపి కార్యకర్తలతో 'మేరా బూత్ సబ్సే మజ్బూత్' సంవాద్ కార్యక్రమంలో ప్రసంగిస్తారు. గత దశాబ్ద కాలంలో అస్సాం సాధించిన అభివృద్ధిని ప్రశంసించిన ఆయన, పుదుచ్చేరి ప్రజల ఆకాంక్షలను ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చిందని పేర్కొన్నారు. రెండు ప్రాంతాల్లోనూ డబుల్ ఇంజన్ ప్రభుత్వం పట్ల ప్రజలు ఆసక్తిగా ఉన్నారని మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు.

NSD

## GOYAL FISHERIES – WTO

భారత ఆహార భద్రత, జీవనోపాధిలో మత్స్య రంగం కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కెమెరూన్‌లో జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ 14వ మంత్రివర్గ సమావేశంలో భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన

గోయల్, 9 మిలియన్లకు పైగా మత్స్యకార కుటుంబాల ప్రయోజనాలను కాపాడే నివేదికను సమర్పించారు. వార్షిక చేపల వేట నిషేధం వంటి భారత్ చేపడుతున్న సుస్థిర పద్ధతులను మంత్రి ప్రస్తావించారు.

NSD

**PARLIAMENT TODAY**

లోక్‌సభ ఈరోజు 2025 ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్ రప్సీ కోడ్ సవరణ బిల్లుపై చర్చించనుంది. కంపెనీలు, వ్యక్తుల మధ్య ఎదురయ్యే ఆలస్యాలను, సమస్యలను పరిష్కరించడం ఈ బిల్లు ముఖ్య ఉద్దేశ్యం. అలాగే వామపక్ష తీవ్రవాదాన్ని నిర్మూలించే ప్రయత్నాలపై కూడా సభలో చర్చ జరగనుంది. రాజ్యసభ 2026 సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ బిల్లును పరిశీలనకు చేపడుతుంది. ఇందులో ఐజీ, ఏడీజీ, డీజీ వంటి ఉన్నత స్థాయి పోస్టుల్లో ఐపీఎస్ అధికారులను డిప్యూటేషన్‌పై నియమించే నిబంధనలు ఉన్నాయి.

NSD

**EVE. PM- KERALA**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం దృష్ట్యా, అక్కడ నివసిస్తున్న భారతీయుల భద్రతకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ప్రధానమంత్రి, సీనియర్ బీజేపీ నాయకుడు నరేంద్రమోదీ తెలిపారు. పాలక్కాడ్‌లో నిన్న జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ... పశ్చిమాసియా సంఘర్షణల ప్రభావం మన దేశంపై పడకుండా ప్రభుత్వం నిశితంగా పర్యవేక్షిస్తోందని చెప్పారు. గల్ఫ్ దేశాల్లో ఉన్న సుమారు కోటి మంది భారతీయుల భద్రత కోసం ఆయా దేశాల నాయకులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, భారత రాయబార కార్యాలయాలు నిరంతరం సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే, ఇంతటి సున్నితమైన అంశాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని విమర్శించారు. కేరళలోని LDF, UDF కూటములు రాష్ట్రాన్ని అవినీతి ఊబిలోకి నెట్టాయని, కేవలం బీజేపీ-ఎన్డీఏ కూటమి మాత్రమే రాష్ట్ర అభివృద్ధిని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చగలదని మోదీ స్పష్టం చేశారు.

BYTE ... MODI

**NSD**

## EC- NOTIFICATION

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశకు సంబంధించి ఈరోజు నుండి నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభం కానుంది. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏప్రిల్ 23న ఒకే దశలో పోలింగ్ జరుగుతుంది. తమిళనాడులో నామినేషన్ల దాఖలుకు ఏప్రిల్ 6 చివరి తేదీ కాగా, మరుసటి రోజు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 చివరి తేదీ.

పశ్చిమ బెంగాల్‌లో మొదటి దశలో 152 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహిస్తారు. నామినేషన్ల దాఖలుకు ఏప్రిల్ 6 చివరి తేదీ. కాగా, పరిశీలన మరుసటి రోజు జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు వచ్చే నెల 9వ తేదీ చివరి గడువు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశకు సంబంధించిన నోటిఫికేషన్ ఏప్రిల్ 2న విడుదల కానుంది. ఈ దశలో 142 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏప్రిల్ 29న పోలింగ్ జరగనుంది.

NSD

## WEST ASIA- IRAN -US

దౌత్యపరమైన ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తున్నప్పటికీ, అమెరికా రహస్యంగా భూతల దాడికి ప్రణాళిక రచిస్తోందని ఇరాన్ పార్లమెంటరీ స్పీకర్ మహ్మద్ బాఘెర్ ఖలీబాఫ్ ఆరోపించారు. అమెరికా దళాలు తమ భూభాగంలోకి ప్రవేశిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ తరుణంలో 3,500 మంది సైనికులతో **USS** ట్రిపోలీ నౌక మధ్య ప్రాచ్యానికి చేరుకుంది. మరోవైపు ఇరాన్ సైనిక స్థావరాలపై దాడులు చేస్తామని ఇజ్రాయెల్ పేర్కొంది. దీనికి ప్రతిస్పందనగా ఇరాన్ కూడా అమెరికా, ఇజ్రాయెల్ అధికారుల నివాసాలను, విద్యా సంస్థలను లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించింది. ఈ యుద్ధంలో ఇప్పటి వరకు ఇరాన్, ఇజ్రాయెల్, లెబనాన్ వంటి దేశాల్లో కలిపి 3 వేల మందికి పైగా మరణించారు.

ఉద్రిక్తతలను తగ్గించేందుకు సౌదీ అరేబియా, ఈజిప్ట్, టర్కీ, పాకిస్థాన్ విదేశాంగ మంత్రులు ఇస్లామాబాద్‌లో సమావేశమయ్యారు.

NSD

## KHELO INDIA TRIBAL GAMES

ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న ఖేలో ఇండియా గిరిజన క్రీడల ఐదవ రోజున రాయ్‌పూర్‌లో హాకీ, ఫుట్‌బాల్, వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు జరగ్గా, అంబికాపుర్‌లో రెజ్లింగ్ పోటీలు జరిగాయి. జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్ రెజ్లర్లు చెరో రెండు బంగారు పతకాలను సాధించారు. మిజోరం వెయిట్‌లిఫ్టర్లు రెండు స్వర్ణ పతకాలను గెలుచుకోగా, జమ్మూ కాశ్మీర్ రెజ్లింగ్‌లో ఒక బంగారం, ఒక రజతంతో పతకాల పట్టికలో ఖాతా తెరిచింది. వెయిట్‌లిఫ్టింగ్ 86 కేజీల విభాగంలో మహారాష్ట్రకు చెందిన సాక్షి బుర్కులే, మిజోరం కు చెందిన జోసాంగ్‌జువాలి స్వర్ణ పతకాలు సాధించారు. పురుషుల 110 కేజీల విభాగంలో అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన సాంటో లాపుంగ్, మిజోరానికి చెందిన డేవిడ్ బంగారు పతకాలు గెలుచుకోవడంతో వెయిట్‌లిఫ్టింగ్ ఈవెంట్‌లు ముగిశాయి. ఈరోజు ఆరవ రోజు రాయ్‌పూర్‌లో ఆర్చరీ, హాకీ, ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, బస్తర్ డివిజన్ కేంద్రమైన జగదల్‌పూర్‌లో అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం కానున్నాయి.

NSD

## SOCIAL JUSTICE- MEETING

కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ అధ్యక్షత న్యూఢిల్లీలో మాదకద్రవ్యాల నుంచి విముక్తి, పునరావాసంపై 5వ జాతీయ సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల డిమాండ్‌ను తగ్గించడమనే అంశంపై కమిటీ సభ్యులందరూ తమ అభిప్రాయాలను, సూచనలను, క్రమం తప్పకుండా పంచుకోవాలని కోరారు. ముఖ్యంగా పిల్లలు, యువతలో మాదకద్రవ్యాల నివారణ ప్రయత్నాలను పెంచాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో కమిటీ పునరుద్ఘాటించింది.

NSD

## IPL

ముంబైలోని వాంఖడే స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన ఐపీఎల్ రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ పై - ముంబై ఇండియన్స్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్, కెప్టెన్ అజింక్యా రహానే 67 పరుగుల, అంగ్ క్రిష్ రఘువంశీ 51 పరుగులు చేయడంతో 4 వికెట్ల నష్టానికి 220 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ముంబై ఇండియన్స్, రోహిత్ శర్మ 78 పరుగులు, ర్యాన్ రికెల్టన్ 81 పరుగులు చేయడంతో 19.1 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. మూడు వికెట్లు తీసిన ముంబై ఇండియన్స్ బౌలర్ శార్దూల్ ఠాకూర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

ఈరోజు రాత్రి *7* గంటల 30 నిమిషాలకు గౌహతిలోని బర్సపరా క్రికెట్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ - చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది.

NSD

**IMD WEATHER**

ఢిల్లీ, చండీగఢ్, హర్యానా, తూర్పు రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఈరోజు వడగళ్ల వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది.

NSD

**SHUKLA MP-I 30.03.2026**

**PM-MERA BOOTH SABSE MAZBOOT**

Prime Minister and Senior BJP Leader Narendra Modi will address the party workers of Assam and Puducherry under Mera Booth Sabse Mazboot Samvaad via Namo App today. In a social media post, Mr Modi said that Assam's progress in the last decade is for everyone to see, and the state is known for its developmental strides across sectors. Mr Modi further noted that due to the development work, people are all set for five more years of the double-engine NDA government. In an another post, Mr Modi noted that the double-engine NDA Government has fulfilled the aspirations of the people of Puducherry over the last 5 years. He expressed his excitement to interact with the party workers of Puducherry.

**CB/SAKLEN/0533**

**TRIPTI::NAVNEET EP-I 29.03.2026**

**EVE. PM- KERALA (includes all related stories)**

Prime Minister and senior BJP leader Narendra Modi today said that the central government has prioritised the safety of Indians in conflict zones amidst the ongoing crisis in West Asia, which has a sizeable number of people from Keralam. Addressing a campaign rally in Palakkad this afternoon, the Prime Minister highlighted the government's response to the West Asia conflict and said, India is closely monitoring the situation and actively working to minimise its impact on the country. He added that he has been in constant touch with leaders of Nations affected by the conflict to ensure the safety of Indians. Indian embassies, he said, are operating round the clock to assist citizens in affected areas. He criticised the Congress for politicising the sensitive issue by making dangerous statements. Mr. Modi alleged that the Congress was seeking political gains at the cost of the safety of nearly one crore Indians living in Gulf countries. Prime Minister also launched a sharp attack on States' dominant political parties, the Left Democratic Front and United Democratic Front, accusing them of trapping the state in a cycle of corruption. He said, only the BJP-NDA can fulfil people's aspirations and ensure development.

The Prime Minister later reached Thrissur to hold a roadshow. He received a rousing welcome, energizing party workers. During the roadshow, he passed through Swaraj Round in a specially designed vehicle, greeting people gathered on both sides of the road. Despite the scorching summer heat, tens of thousands of people waited with undiminished enthusiasm. Keralam Assembly elections will be held on 9th of next month.

**ANI/CB/1915**

**SHUKLA MP-I 30.03.2026**

**GOYAL FISHERIES - WTO**

Union Commerce and Industry Minister Piyush Goyal emphasized that the fisheries sector plays a key role in securing India’s food security and ensuring livelihood, supporting more than 9 million fisher families largely comprising small, traditional, and artisanal fishermen practicing sustainable methods. Leading the Indian delegation, at the World Trade Organization's

14th ministerial conference in Cameroon, the Minister presented India's balanced and people-centric approach to fisheries governance. Emphasizing on India's proactive and historical conservation efforts, including the annual fishing ban, Mr. Goyal underlined India's long-standing commitment to sustainability. India also underscored that the challenge of overcapacity and overfishing arises from heavily subsidised industrial fleets, and not from small-scale fishermen in India and other developing and least developed countries. The 14th ministerial conference of the World Trade Organization which began on the 26th of this month, concluded yesterday.

**CB/PRIYA/0410**

**SHUKLA MP-I 30.03.2026**

**PARLIAMENT TODAY**

The Lok Sabha will today take up the Insolvency and Bankruptcy Code (Amendment) Bill, 2025, for further discussion. The Bill aims to further amend the Insolvency and Bankruptcy Code 2016. It seeks to address procedural delays and interpretational issues among companies and individuals. The house is also scheduled to raise a discussion on efforts to free the country from left-wing extremism Rajya Sabha is scheduled to take up the Central Armed Police Forces (General Administration) Bill, 2026, for consideration and passing. The bill aims to regulate the general rules governing the recruitment and conditions of service of Group A General Duty Officers and other officers in the Central Armed Police Forces. The Bill has provisions that 50 per cent of the total posts in the rank of Inspector General, and a minimum of 67 per cent of the posts in the rank of Additional Director General, and all posts in the rank of Special Director General and Director General shall be filled by Indian Police Service,IPS officers on deputation.

**CB/AMAN/0358**

**SHUKLA :: AARTI MP-I 30.03.2026**

**EC- NOTIFICATION**

Filing of nominations will begin today for Tamil Nadu Assembly elections and first phase of Assembly polls in West Bengal with the issuance of notifications. All 234 Assembly Constituencies of Tamil Nadu will go to polls on 23rd of April in a single phase. The nominations for Tamil Nadu will close

on 6th of April, while scrutiny of nominations will be taken up the next day. The last date of withdrawal of candidature is 9th April. In West Bengal, 152 Assembly constituencies will go to polls on the 23rd of April in the first phase. The last date filling of nominations is 6th April, while the scrutiny will take place next day. The last date withdrawal of candidature is 9th of next month. The notification for the second phase of Assembly elections in West Bengal to be issued on 2nd of April. 142 Assembly constituencies will go to polls in this phase on 29th of April.

**EC/AGENCIES/0630**

**BAIG:MK NP II 29.03.26**

**WEST ASIA- IRAN -US**

Iran's parliamentary speaker has accused the United States of secretly planning a ground invasion, despite appearing to pursue diplomatic efforts to end the Middle East conflict. Speaker Mohammad Bagher Qalibaf today said Iranian forces are ready to respond if US troops enter the country, warning that they would be set on fire and pledging retaliation against regional partners. Quoting by official IRNA news agency, he also called for national unity, saying the conflict has reached a most critical stage.

The United States Ship (USS) Tripoli, carrying 3,500 sailors and Marines, has arrived in the Middle East, said US Central Command (CENTCOM). In a related development, the Chief of US Central Command, Admiral Brad Cooper, met with Lieutenant General Eyal Zamir and senior Israeli military officials in Israel to discuss the ongoing conflict with Iran and efforts to curb Tehran's weapons production. Earlier, an Israeli military spokesperson said the IDF expects to complete strikes on all critical components of Iran's military production within days. Meanwhile, Iran's joint military command has declared private residences of US and Israeli officials as legitimate targets. Spokesperson Ebrahim Zolfaghari said the move targets military and political officials in the region, including Israel, in response to attacks on Iranian residential areas by the United States and Israel.

Iran's Foreign Minister Seyed Abbas Araghchi has also strongly condemned the US-Israeli strikes targeting Iranian universities and educational institutes, accusing both countries of attempting to suppress

knowledge through violence and intimidation amid the West Asia conflict. Following this, Iran's Islamic Revolutionary Guard Corps (IRGC) issued a stern warning that American and Israeli universities in the West Asian region could be considered legitimate targets in retaliation. In diplomatic efforts, the foreign ministers of Saudi Arabia, Egypt, Türkiye, and Pakistan met in Islamabad to discuss ways to de-escalate the conflict and promote regional security today. The meeting came amid delays in direct US-Iran talks, but no joint statement was issued. The death toll continues to rise as over 3,000 people have been killed in the war that began with US and Israeli strikes on Iran. More than 1,900 have died in Iran, 19 in Israel, 1,100 in Lebanon, 80 in Iraq, and 20 in Gulf states.

**<><><> BAIG/PTI/ANI/NET/0310**

**TRIPTI EP-I 29.03.2026**

**SOCIAL JUSTICE- MEETING**

Minister of Social Justice and Empowerment Dr Virendra Kumar chaired the 5th Meeting of the National Consultative Committee on De-addiction and Rehabilitation in New Delhi today. Addressing the gathering, the minister urged all members of the committee to actively and regularly share their views, suggestions, and feedback on this critical national issue of drug demand reduction. During the meeting, the committee stressed the need to increase preventive efforts, especially among children and youth. It was suggested that students in colleges and universities should be more actively involved in awareness campaigns. Members highlighted the need to increase the number of treatment centres, especially those dedicated to women and children. They also emphasized the importance of following standard procedures to ensure quality care. The expansion of de-addiction and rehabilitation services was also a key discussion. The committee also discussed the need for a strong monitoring system to track drug demand reduction activities and rehabilitation services. This would help ensure that programs are effective and reach those in need. The meeting called for further expansion of the Nasha Mukt Bharat Abhiyan to spread awareness and create a larger impact across the country. Members also suggested better coordination between different government platforms to address both drug supply and demand issues together.

**<><>AMAN/2046**

**SHUKLA MP-II 30.03.2026**

**IPL**

In IPL cricket, Mumbai Indians defeated Kolkata Knight Riders by six wickets in the second match at the Wankhede Stadium in Mumbai last night. Put into bat first, Kolkata Knight Riders posted a massive total of 220 for 4 with the help of captain Ajinkya Rahane's 67 and Angkrish Raghuvanshi's 51 runs. In reply, Mumbai Indians overhauled the target for the loss of four wickets in 19.1 overs riding on Rohit Sharma's 78 and Ryan Rickelton's 81 runs. Mumbai Indians bowler Shardul Thakur was named Player of the Match after picking up three wickets. The two-month-long tournament will continue till 31st of May. Today, Rajasthan Royals will take on Chennai Super Kings at the Barsapara Cricket Stadium in Guwahati at 7:30 PM.

**CB/BAIG/NET/0424**

**SHUKLA MP-II 30.03.2026**

**KHELO INDIA TRIBAL GAMES**

On the fifth day of the ongoing first Khelo India Tribal Games in Chhattisgarh, competitions in hockey, football and weightlifting were held in Raipur yesterday, while wrestling events took place in Ambikapur. Wrestlers from Jharkhand and Himachal Pradesh secured two gold medals each. Mizoram weightlifters clinched two gold medals, while Jammu and Kashmir opened its medal tally with one gold and one silver in wrestling. In weightlifting, Maharashtra’s Sakshi Burkule won gold in the women’s 86 kilogram category, while Mizoram’s Zosangzuali secured gold in the above 86 kilogram category.

In the men’s section, Arunachal Pradesh’s Sambo Lapung won gold in the 110 kilogram category, while Mizoram’s David clinched gold in the above 110 kilogram category. With this, weightlifting events concluded.

In wrestling held in Surguja, Jharkhand’s Poonam Oran won gold in the women’s 50 kilogram category, while Himachal Pradesh’s Priyanka Choudhary secured gold in the 62 kilogram category.

In men’s freestyle, Munir Hussain of Jammu and Kashmir won gold in the 74 kilogram category, and Maharashtra’s Vinod Sarkal in the 125 kilogram category. In Greco-Roman events, Jharkhand’s Anjit Kumar Munda won gold in the 67 kilogram category, while Himachal Pradesh’s Navish Kumar secured gold in the 97 kilogram category. In women’s football in Raipur, Chhattisgarh

defeated Gujarat two-one. In women’s hockey, Chhattisgarh beat Bihar nine-nil.

On the sixth day today, archery, hockey and football matches will be held in Raipur, while wrestling will continue in Surguja. Athletics events will begin in Jagdalpur, the divisional headquarters of Bastar. The Khelo India Tribal Games began in Chhattisgarh on the 25th of this month and will continue till the 3rd of next month. More than three thousand athletes from 30 states and Union Territories are participating.

**CB/VIKALP SHUKLA/RAIPUR/WHATSAPP/0429**

**SHUKLA MP-I 30.03.2026**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange color warning for thunderstorm accompanied by hailstorm over Delhi, Chandigarh, Haryana, East Rajasthan, Himachal Pradesh, Madhya Maharashtra, Punjab and Uttarakhand during the day. According to IMD, similar conditions will also prevail over Marathwada and West Madhya Pradesh today. The Met Department has forecast heavy rainfall at isolated places over Jammu and Kashmir, Ladakh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura today. It also predicted thunderstorms accompanied by lightning over Arunachal Pradesh, Keralam and Mahe during the next two days.

**SAUMYA/0634**